





# కాంగ్రెస్ హయాంలో దశాబ్దాలు గడిచినా

# నెరవేరని గరీబ్ హటావో నినాదం

- పదేళ్లలోనే ఎంతో ప్రగతి సాధించాం
- మరో మారు ఆశీర్వదిస్తే బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్
- మెజార్టీ స్థానాలు ఇవ్వండి అభివృద్ధికి మోడీ గ్యారెంటీ
- అవినీతిలో పోటీపడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్..
- దేశ వ్యతిరేక, మతపుత్వ శక్తులు ఏకమవుతున్నాయి
- సామాజిక న్యాయం మోడీ విధానం
- ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం..
- విజయ సంకల్ప సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ







**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి-జయశంకర్ మార్చ్ 16:**

దశాబ్దాలు గడిచిన దేశంలో గరీబీ హటావో నినాదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని, గడచిన పదేళ్లలోనే తమ నేతృత్వంలోని భాజాపా ప్రభుత్వం ఎంతో ప్రగతి సాధించిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇప్పటికే 25కోట్ల మంది భారతీయులు దారిద్రం నుండి బయటపడ్డా రన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో జరిగిన బిజెపి విజయ సంకల్పయాత్ర ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అధ్యక్షతన జరిగింది. దేశంలో, రాష్ట్రంలో బిజెపికి మెజార్టీ స్థానాలు గెలిపిస్తే ఆయా రాష్ట్రాల అభివృద్ధికి నరేంద్ర మోడీ గ్యారెంటీగా ఉంటాడని ఆయన అన్నారు. దేశంలో మతతత్వ శక్తులు ఏకమై అల్లర్లు సృష్టించడానికి విఫల యత్నాలు చేస్తున్నాయని వాటిని పసిగట్టి శిక్షించాల్సిన అవసరం భారతీయులైన మనందరిపై ఉందన్నారు. అవినీతిపరులు ఎంతటి వారైనా వారిని వదిలిపెట్టే ముచ్చటే లేదని హెచ్చరించారు. దేశంలోఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు సైతం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దళితుల పట్ల కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో యాదాద్రిలో ఉపముఖ్యమంత్రి కి జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రజలు ఆశలు ఆకాంక్షలు నెరవేర్చాలంటే త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిపించి ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఎలా ఎండగట్టారో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలే నామరూపాలు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ మద్యం ,మట్టి, ఇసుకతో పాటు ప్రభుత్వ రంగాల లో లక్షల కోట్లకు అవినీతికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దొంగలు అయిన బి ఆర్ ఎస్ చేతుల నుండి ఇప్పుడు గజదొంగలు అయిన కాంగ్రెస్ చేతుల్లోకి రాష్ట్రం వెళ్లిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం సర్వనాశనం కావడానికి కాంగ్రెస్ పార్టీకి ఐదు ఏళ్ళు కూడా పట్టదని ఆయన అన్నారు. రాష్ట్ర పాలనా విధానాలను చక్కదిద్దడానికి కేంద్రంలో మెజార్టీ సీట్లు బిజెపికి గెలిపించి ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. దశాబ్దాల తరబడి పరిపాలించిన ఈ రాష్ట్ర పేదల బతుకులు మారలేదని ఆయన అన్నారు. సొంత ఇల్లు పేదలకు మరుగుదొడ్లు, విద్యుత్తు, కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్ వంటివి కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుందని మోడీ గుర్తు చేశారు. ఈ దేశ వాసులైన 140 కోట్ల ప్రజల కోసం 24 గంటలు శ్రమిస్తూ దేశ ఆర్థిక పరిస్థితిని ఐదో స్థానంలో నిలబెట్టామని ఆయన అన్నారు. . 25 సంవత్సరాల నుండి ప్రజల కోసం పనిచేస్తున్న నాకు 140 కోట్ల కుటుంబ సభ్యులు ఉన్నారని అన్నారు. ప్రజాస్వామికంగా ఉన్న 370 ఆర్టికల్ రద్దుతో పాటు దేశంలో 90 శాతం ప్రజలు నమ్మే రామ మందిరాన్ని నిర్మించి దైవభక్తిని చాటుకున్నామని గుర్తు చేశారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 80 లక్షల మందికి వైద్య సేవలు అందించామని ఈ సందర్భంగా తెలిపారు. కోటి యాభై లక్షల మందికి ఆరోగ్య బీమా వర్తింపజేశామన్నారు. 67 లక్షల మహిళల కు ముద్ర పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోగా పథకాలను అడ్డుకోవడం చూస్తుంటే ప్రజల అభివృద్ధి పట్ల వారికి చిత్తశుద్ధి లేదని మనకు అర్థమవుతుందని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా ప్రజలను మోసం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో ఉన్నారని ఆయన విరుచుకుపడ్డారు. చౌకీదారుగా పనిచేస్తున్న నాకు ఈ దేశ ప్రధానిగా మూడోసారి పని చేసే అవకాశం కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కట్టా సుధాకర్ రెడ్డి, బంగారు శృతి, తల్లోజు ఆచారి ఎంపీ రాములు, బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఇన్చార్జి దిలీప్, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ , మహబూబ్నగర్ అభ్యర్థి డీకే అరుణ, నల్గొండ అభ్యర్థి సైదిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , జక్కా రఘునందన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# జిఎన్ఆర్‌లో కల్చరల్ ప్రోగ్రామ్స్

- వివిధ కళలతో పట్టణ ప్రజలను ఆకట్టుకున్న విద్యార్థి, విద్యార్థినీలు
- హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- విద్యార్థుల కళా ప్రదర్శనలు తిలకించిన ఎమ్మెల్యే





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ మార్చి 16:**

అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ప్రవేటు పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులు చేత పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు కన్నుల పండుగగా కొనసాగాయి. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో కల్చరల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ఎడమ అలరాజు ఆధ్వర్యంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. కల్చరల్ సాంస్కృతిక దృశ్యాలను దగ్గరుండి ఎమ్మెల్యే తిలకించారు. విద్యార్థుల నైపుణ్యాలకు ఎమ్మెల్యే ఫిదా అయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు వందలాదిగా హాజరై తమ పిల్లలు ప్రదర్శన తిలకించారు. అచ్చంపేట పట్టణంలో కార్పొరేట్ పాఠశాల కు దీటుగా జి ఎన్ ఆర్ పాఠశాలను అన్ని విధాలుగా ముందుకు తీసుకు వెళ్తుండడంతో అచ్చంపేట ప్రజలు పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు ఆ పాఠశాలకు పంపించేందుకు మొగ్గు చూపుతున్నారు.




# రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలి

- జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన
- చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు




**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని మార్చి 16:**

ఖమ్మం జిల్లా జడ్పీ సెంటర్ చింతకాని మండలం దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని చింతకాని మండలం అంబేద్కర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన కూడలి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు మాట్లాడుతూ.చింతకాని మండలం పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు ఎంపిక చేసి రెండు సంవత్సరాలు కావస్తున్న కొందరికి మొదటి విడత మరికొందరికి రెండో విడత నిధులు లబ్ధిదారులకు ఇంకా చేరలేదు. పలుమార్లు చింతకాని మండలంలో దళితులు దళిత సంఘాలు.అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్న చేస్తాం చూస్తాం అనే మాట తప్ప. అధికారుల ఆఫీసుల చుట్టూ మా చెప్పులు అరిగేల తిరిగిన గొంతు చించుకొని మొరపెట్టుకున్న మా దళితుల గోడును వినే వారే లేరు. ఇకనైనా దయవుంచి మా దళితులపై కనికరం చూపించి దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని చేయలేని పక్షంలో జిల్లాలో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తాం. మా దళితుల కోసం ఏ పోరాటం కోసమేనా చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు నేను సిద్ధం.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క . జననేత పేద ప్రజల కష్టం తెలిసిన మనిషి మంత్రి మా పొంగులేటి శ్రీనన్న. సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు వీరికి నా విన్నపము దయచేసి మా దళితులకు వెంటనే రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమానికి చింతకాని మండలం దళితులు దళిత సంఘాల నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బరిలో నివేదిత

- కార్యకర్తల అభీష్టం మేరకు బరిలో ఉంటానన్న నివేదిత
- ఉప ఎన్నిక ఏకగ్రీవానికి సహకరించాలని ఇతర పార్టీలకు విజ్ఞప్తి
- లాస్యనందిత మృతికి గులాబీశ్రేణుల సంతాపం
- కవిత అక్రమ అరెస్టు ఖండిస్తూ నిరసన
- లాస్యనందితను గుర్తుచేసుకుని కన్నీటిపర్యంతమైన నివేదిత
- నివేదితకు గులాబీశ్రేణుల సంపూర్ణ మద్దతు





**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

గులాబీ నేతలు, కార్యకర్తల అభీష్టం మేరకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బరిలో ఉంటానని దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత సోదరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఏకగ్రీవం కావడానికి ఇతర పార్టీలు కూడా సహకరించాలని కోరారు. దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత ఆశయసాధన కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథం, పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత నివాసం గులాబీశ్రేణులతో కిటకిటలాడింది. జోహార్ సాయన్న, జోహార్ లాస్యనందిత నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. ముందుగా దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం తెలియజేస్తూ గులాబీశ్రేణులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఈ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. లాస్య నందిత హఠాన్మరణంపై కన్నీరుమున్నీరయ్యారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న నాయకురాలు ఇంత చిన్న వయస్సులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోతుందని ఊహించలేదన్నారు. ఏదేమైనా ఈ కష్టకాలంలో సాయన్న కుటుంబానికి అండగా ఉంటామని గులాబీ క్యాడర్ స్పష్టం చేశారు. లాస్యనందిత సోదరి, పార్టీ నాయకురాలు నివేదిత కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికల బరిలో ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు. లాస్యనందిత కంటే రెట్టింపు మెజార్టీతో నివేదితను గెలిపించుకుంటామని తెలిపారు. నివేదిత మాట్లాడుతూ... గులాబీ క్యాడర్ అభీష్టానుసారం కంటోన్మెంట్ ఉప ఎన్నికల బరిలో ఉంటానని స్పష్టం చేశారు. త్వరలోనే పార్టీ హైకమాండ్ ను కలుస్తామన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక ఏకగ్రీవం కావడానికి ఇతర పార్టీలు కూడా సహకరించాలన్నారు. ఒకవేళ ఎన్నికలు అనివార్యమైతే బరిలో నిల్చుని, ప్రజలందరి ఆశీర్వాదాన్ని కోరుతానన్నారు. లాస్యనందితలాగే తనను కూడా ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని నివేదిత ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అక్రమ అరెస్టుపై సికింద్రాబాద్ కంటోన్మెంట్ గులాబీ శ్రేణులు నియోజకవర్గంలో నిరసన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై పక్ష కట్టిందని, ప్రజలందరూ బిజెపికి బుద్ధి చెప్పాలని ఆమె తెలిపారు.

# గిరిజన వ్యక్తిపై బీరు బాటిల్‌తో దాడి

- తల పగిలి నాలుగు కుట్లు పడ్డ వైనం
- కులం పేరుతో దూషిస్తూ పచ్చి బూతులు తిట్టిన బోనకల్‌కి చెందిన మరీదు శ్రీను
- తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించిన గిరిజన వ్యక్తి



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 16:**

బోనకల్ మండల కేంద్రంలో రాత్రి సమయంలో బోనకల్ గ్రామానికి చెందిన గుగులోతు శ్రీను అనే గిరిజన వ్యక్తి తన వ్యక్తిగత కూలి పనులు ముగించుకొని ఇంటికి వెళుతూ స్థానిక సినిమా హాలు థియేటర్ ఎదురుగా ఉన్న చిన్న హోటల్ దగ్గర టీ తాగుతూ ఉండగా అదే బోనకల్ గ్రామానికి చెందిన మరీదు శ్రీను మద్యం సేవించి ఉన్నాడు.టీ తాగుతున్న గుగులోతు శ్రీను పై కులం పేరుతో దూషిస్తూ పచ్చి బూతులు తిడుతూ మరీదు శ్రీను దగ్గర ఉన్న బీరు బాటిల్ తో గుగులోతు శ్రీను తల పై తీవ్రంగా కొట్టాడు. దాంతో గుగులోతు శ్రీనుకు తలపగిలి నాలుగు కుట్లు పడ్డట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో గుగులోతు శ్రీను కు చేతి పైన మరికొన్ని చోట్ల కుడా గాయాలు కావడంతో అతని ఒంటిపై ఉన్న బట్టలు నెత్తురుతో ఎర్రగా మారాయి..ఏం జరిగిందో అర్థం కాని గుగులోతు శ్రీను నన్ను ఎందుకు తిడుతు.. కొడుతున్నావు అంటూ.. తనపైపైకి వస్తున్న మరీదు శ్రీనును కట్టడి చేయటానికి ఎంత ప్రయత్నం చేసిన మద్యం సేవించి ఉన్న మరీదు శ్రీను ఆగకుండా బూతులు తిడుతూ.. మరల మరల దాడి చేయటానికి ప్రయత్నం చేశాడు.దీంతో భయపడ్డా గుగులోతు శ్రీను మరీదు శ్రీనును నెట్టేసి అక్కడ నుండి ఇంటికి వచ్చాడు. నెత్తుటి మరకలతో గుగులోతు శ్రీను ను చూసి అతని కుటుంబ సభ్యులు ఏం జరిగింది అంటూ... కంగారు పడ్డారు.ఆ రాత్రి గుగులోతు శ్రీను భయం భయంగా ఇంట్లోనే ఉండి తెల్లారి పొద్దున తనపై దాడి చేసిన మరిదు శ్రీను పై పోలీస్ స్టేషన్లో జరిగిన విషయాన్ని చెప్పి ఫిర్యాదు చేశాడు. దాడి సమయంలో మరో ముగ్గురు సాక్షులుగా ఉన్నట్టు గుగులోతు శ్రీను తెలిపాడు. నాకు తగు న్యాయం చేయాలి అంటూ పోలీసులను వేడుకున్నాడు. పరిస్థితిని గమనించిన బోనకల్ పోలీసులు గాయపడ్డ గుగులోతు శ్రీను ను మెడికల్ సర్టిఫికెట్ కోసం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు తెలిసింది.

**ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్:** గిరిజనుడైన గుగులోతు శ్రీనును బీరు బాటిల్ తో కొట్టడమే కాకుండా కులం పేరుతో దూషించి మరల రివర్స్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్న మరీదు శ్రీను పై గిరిజన సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బోనకల్ మండలంలో కేవలం బోనకల్ - రావినూతల గ్రామాలలోనే లంబాడ గిరిజనులు అతికొద్ది మంది ఉన్నారని, వ్యక్తిగత కక్షలతో కావాలనే మందు సీసా తో దాడి చేసి తల పగలగొట్టి ఇలా కులం పేరుతో దూషిస్తూ విచ్చలవిడిగా మాట్లాడుతున్న మరీదు శ్రీను పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని ఆ సంఘం నేతలు గుగులోతు పంతులు నాయక్ , గుగులోతు రమేష్, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు నరేష్, బానోతు మురళి, బోడ శ్రీనివాస్ తదితరులు పోలీసులను కోరారు.

# నేటి ఫోకస్ న్యూస్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమితులైన చారకొండ వెంకటేష్ శుభాకాంక్షలు..

- నల్లమల్ల ప్రాంతము నుండి రాష్ట్రస్థాయికి

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భారత్ మార్చి 16:**

తెలంగాణ రాష్ట్ర నేటి ఫోకస్ న్యూస్ కోఆర్డినేటర్ గా నల్లమల్ల ప్రాంతానికి అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామవాసి చారకొండ వెంకటేష్ ను నేటి ఫోకస్ న్యూస్ యజమాన్యం వారి అనుభవాన్ని మరియు జ్ఞానాన్ని గుర్తించి రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల నల్లమల్ల మీడియం మిత్ర మండలి సభ్యు లు ఆర్ భరత్, శ్రీధర్, లక్ష్మీపతి, తరుపున నేటి ఫోకస్ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమితులైన చారకొండ వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగినది.



